## ఇసుక మాఫియా బరితెగించి రెవెన్యూ అధికారులపైనే హత్యాయత్నానికి ఒడిగట్టింది




బోధన్ ఏప్రిల్ 1 వార్త నిర్భయం : బోధన్‌లో ఇసుక మాఫియా బరితెగించి రెవెన్యూ అధికారులపైనే హత్యాయత్నానికి ఒడిగట్టింది. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో తనిఖీలు చేపట్టేందుకు వెళ్లిన ఆర్ఐ నాగేశ్వరరావును అడ్డుకున్న డ్రైవర్ హైదర్, తన వాహనాన్ని నేరుగా ఆయనపైకి దూసుకెళ్లించాడు. ఈ ప్రమాదకర దాడిలో ఆర్ఐ నాగేశ్వరరావు చేతికి తీవ్ర గాయాలవ్వగా, ప్రాణాపాయం నుండి తృటిలో తప్పించుకున్నారు. అధికారుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందిపైనే దాడులకు దిగడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు డ్రైవర్ హైదర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరిపోతుండటంతో, ఇకపై అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

## మహ్మద్ అబ్దుల్ తాహెర్ కి నన్నపునేని నరేందర్ ఘనంగా సన్మానం



వరంగల్.ప్రతినిధి ఎప్రిల్ 01 (వార్త నిర్భయం) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ బాసిత్ తాహేర్ సౌదీ అరేబియాలో ఉన్న పవిత్రమైన ప్రదేశం మక్కహ్ కు ఉమ్రా చెయ్యడానికి వెళుతున్న సందర్భంగా వారికి వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.మండిబజార్ లొ పూలమాలవేసి షల్వాల తొ సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు 20వ డివిజన్ అద్యక్షుడు ముహమ్మద్ ఎఖ్బల్.. మాజీ కుడా డైరెక్ట మోడమ్ ప్రవీణ్.. సంధని. షకీర్. మైనారిటీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



జడ్చర్ల ఏప్రిల్ 01 వార్త నిర్భయం

జడ్చర్ల న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈ కమిటీలో అధ్యక్షుడిగా బి,యాది రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శిగా సల్లా రాములు, కోశాధికారి పాండు కుమార్, జాయింట్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, గ్రంధాలయ సెక్రెటరీ సాహితీ రెడ్డి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా హాజీ అబ్దుల్ రవుఫ్, ఈసీ మెంబర్ గా విజయలక్ష్మి, తిరుపతయ్య,శేషమ్మ,తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కమిటీని సన్మానించి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు,

## కార్మిక హక్కులను కాలరాసిన బిజెపి

**నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వం అమలు నిలిపివేయాలి.**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు.**




వనపర్తి బ్యూరో ఏప్రిల్ 1 (వార్త నిర్భయం)

ఆత్మకూరు మండల కేంద్రంలో పురపాలక సంఘం సంఘ కార్యాలయం ఎదుట బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్ రాజు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లా కిందికి తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసేందుకు మరియు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మికుల జీవన ప్రమాణాలను దెబ్బతీసే విధంగా అట్లాగే వేతనాలు సమ్మె హక్కులను కాల రాసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వం మరోపక్క కార్పొరేట్ శక్తుల కొమ్ము కాస్తూ వారికి లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నారని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి కార్మికుడికి 26 వేల వేతనం ఇవ్వాలన్న తీర్పును అమలు చేయకుండా కనీస వేతనాలను దెబ్బతీసే విధంగా లేబర్ కోడ్ లో పొందుపరిచారని వీటిని దేశంలో ఉన్న కార్మిక లోకమంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఈ లేబర్ కోడ్లను వెంటనే నిలిపివేయాలని కేరళ తమిళనాడు శాసనసభలు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటిని ఈ రాష్ట్రంలో అమలు చేయకుండా శాసనసభలో తీర్మానం చేయాలని లేబర్ కోడ్ల రద్దయే వరకు కార్మికులంతా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్పీలు వేణుగోపాల్ పల్లవి స్వప్న శ్రావణి చంద్రకళ మహేశ్వరి రమాదేవి మాధవి రేణుక అంజమ్మ తదితరులు పాల్గొన్నారులి

# అన్నదాతలను పట్టించుకోని ఎమ్మెల్యే.

**అన్నదాతలు విన్నవించినా సర్కారు పెడచెవి.**

**సకాలంలో నీళ్లిస్తే పంట చేతికొచ్చేది.పంట నేలపాలైంది..**

**నాసిరకం పైపులు మోటార్లు నెల్విడి లిఫ్ట్ ట్రయల్ రన్ లోనే 150 లీకేజీలు.**

**తక్షణమే ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం అందించాలి.**

**సాగునీటి సమస్యపై స్పందించని స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్.**

**400 ఎకరాల పైనే పశువులకు మేతగా వరి పంటలు**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్.**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 1(వార్త నిర్భయం) మండల కేంద్రంలో సకాలంలో సాగునీరు అందక సుమారు 400 ఎకరాల చేతి వచ్చిన వరి పంట పశువుల మేతగా మారిందనిరైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో నీళ్లులేక పంట పశువుల పాలవుతుంటే గుండెలవిసేలా రైతులు రోదిస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి రైతుల గోస పట్టదా అని ప్రశ్నించారు తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం నెల్విడి ఎత్తిపోతల పథకం లిఫ్ట్ ఆయకట్టులోని నెల్విడి, నర్సింగాపురం, కొన్నూరు,కొన్నూరు పెద్ద తాండ,ద్వారక నగరం వివిధ గ్రామాలు వరి పంట పొలాలు 20రోజులుగా సాగునీళ్లు అందకపోగా కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం కర్షకులకు తీరని కష్టాన్ని,పూడ్చలేని నష్టాన్ని తెచ్చిపెట్టిందని ఆరోపణలు చేశారు. మండలంలోని రామన్ పాడ్ బ్యాక్ వాటర్ రిజర్వాయర్ పై 2006 సంవత్సరంలో గత కాంగ్రెస్ హయాంలో ప్రారంభించారు.

**నాసిరకం పైపులు,నాణ్యతలేని తక్కువ హెచ్పీ గల మోటార్లు తో 16 కోట్లు**

3200 ఎకరాల ఆయకట్టు ఎత్తిపోతల పథకంలో మొత్తం ఆయకట్టు దాదాపు లిఫ్ట్ -10 కిలోమీటర్ కాగా భూగర్భ జలాలు మోటార్ బోర్ల కింద కొంతమంది రైతులు సాగు



చేసుకుంటు అవి కూడా ఎండిపోవడంతో,ఎత్తిపోతల పథకం ద్వారా కొంత కొద్దిగా నీళ్లు పారేయని,ప్రస్తుతం ఇప్పుడు నీళ్లు రాకపోవడంతో స్టేజీ -2లో 1200 ఎకరాల ఆయకట్టు పూర్తిగా ప్రమాదంలో పడిందని ఆరోపించారు.ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని తీసుకొనే వెసలుబాటు ఉన్నప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్‌లోని సామగ్రిని దొంగలు ఎత్తుకెళ్లడంతో స్టేజీ-1,స్టేజీ-2లోనూ విద్యుత్ అధికారులు కనెక్షన్‌లు తొలగించారని స్థానిక రైతులు చెప్తున్నారు.తక్షణమే సాగునీరు అందించాలని అన్నదాతలు విన్నవించినా సర్కారు పెడచెవిన పెట్టిందని,ఫలితంగా పంటలన్నీ నిలువునా ఎండిపోయాయని పంటలు ఎండిపోవడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు.ఎండిపోయిన పంటను పశువులకు మేతగా వేసే దుస్థితి ఏర్పడిందని ఎత్తిపోతల పథకం రెండు స్టేజీలతో ఈ పథకంలో మొత్తం 3200 ఎకరాల ఆయకట్టు మొదటి స్టేజి పంపింగ్ నెల్విడి, రెండో స్టేజి పంపింగ్ నర్సింగాపురం స్టేజీ-2 నుంచి నీటిని ఎత్తిపోయాలంటే ట్రాన్స్‌ఫార్మర్ కావాలని అంటున్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధుల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తున్నా కనికరించడంలేదని, దీనిపై విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు తమకు సహకరించడం లేదని రైతులు చెబుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి లిఫ్ట్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని,లేనిపక్షంలో టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు పోరాటాలు చేస్తామని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్పి పార్టీ నాయకులు కరుణాకర్,బొజ్జ మహేష్ మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యజమాన్యం బాధ్యతగా పిఎఫ్ సమస్యలు పరిష్కరించాలి:

# బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి యాదగిరి, ఎస్ ఎం ఖలీల్

చిన్న చింతకుంట ఏప్రిల్ 1 ( వార్త నిర్భయం ); కార్మికుల నూతన వేతన ఒప్పందం చేయాలని బీడీ పరిశ్రమల యజమాన్యానికి టి ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం 1 ఏప్రిల్ 20 26 న చిన్నచింతకుంట మండల కేంద్రంలో డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది.బీడీ కార్మిక సంఘం నాయకత్వంలో ఇచ్చిన డిమాండ్ నోటీసులు ఈ క్రింది అంశాలను యజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. బీడీ కార్మికుల వేతన ఒప్పందం గడవు తేదీ 01 ఏప్రిల్ 2026 నాటికి ముగుస్తుంది. ఈ రెండు సంవత్సరాల కాల వ్యవధిలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వివిధ రంగాల కార్మికులకు నూతన కనీస వేతనాల జీవోలను ప్రభుత్వం విడుదల చేసింది. వీడీఏ పాయింట్స్ కూడా పెరిగాయి. కానీ మన ప్రాంతంలోని బీడీ కార్మికులు గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఒప్పంద వేతనంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. వీటికి తోడు బీడీ రంగంలో కొత్తగా యువ కార్మికులు రావటం లేదు. వయస్సు పైబడిన వారు సాంప్రదాయ వృత్తిని వదులుకోవటం ఇష్టం లేక, ఏ ఇతర పనులు చేయకుండా బీడీ రంగంపై ఆధారపడి జీవనం గడుపుతున్నారు. అనారోగ్యానికి గురైన, కనీస వేతనాలు అమలు కాకపోయినా తమ జీవితపు విలువైన కాలాన్ని బీడీ పరిశ్రమలోనే గడిపారు. ఈ విధంగా జీవితం గడిపి అనేకులు చనిపోయారు . ఇంకొందరు వయోభారంతో పని మానేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు కానీ, పని మానేసిన వారికి గాని యజమాన్యం నుండి చట్ట ప్రకారం చెల్లించాల్సిన గ్రాట్యూటీ చెల్లించటం లేదు. యజమాన్యం చట్టాలను ఉల్లంఘించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని తెలియజేయుటకు చింతిస్తున్నాం. గతంలో ప్రావిడెంట్ ఫండ్ (పి ఎఫ్)చెల్లించిన కార్మికులకు సాంకేతిక ఇబ్బందులతో వారి డబ్బులు బ్లాక్ అయి ఉన్నవి. ఈ సమస్యను పరిష్కరించటంలో యజమాన్యం కనీస బాధ్యత వహించటం లేదు. గత ఒప్పందం లో ఈ విషయాలు చర్చకు వచ్చాయి. అయినప్పటికీ యజమానులు ఈ రెండు సంవత్సరాలలో పై సమస్యల గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. ఒప్పందానికి ఒప్పందానికి మధ్య సమావేశాలు జరిపి ఉభయ పక్షాల ( కార్మికులు - యజమానులు) సమస్యలు చర్చిస్తామని గత ఒప్పంద చర్చల సందర్భంగా యజమానులు హామీ ఇచ్చారు. హామీ అమలు కాలేదు. అటువంటి చర్చలు జరగలేదు. ఇది కార్మిక యజమానుల సంబంధం లో ఆరోగ్యదాయకమైనది కాదు.



యజమానులకు తమ వ్యాపార విషయాలు తప్పా కార్మికుల సంక్షేమం పట్టదనే అభిప్రాయం కార్మికుల్లో ఏర్పడే అవకాశముంది. కావున ఈ చర్చల సందర్భంగా కార్మికులకు యజమానులకు మధ్య సద్భావన సాంప్రదాయం ఏర్పడాలని , కార్మికుల సంక్షేమాన్ని యజమాన్యం తమ బాధ్యతగా స్వీకరించాలని మేము కోరుకుంటున్నాం. అందుకు తమరు స్నేహపూరిత వాతావరణంలో సత్వరం చర్చలు జరిపి ఈ క్రింది కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని మనవి చేస్తున్నాం.డిమాండ్స్1) వెయ్యి బీడీలకు రూ, 400/- చెల్లించాలి.2) గ్రేట్యూటి చట్ట ప్రకారం అమలు చేయాలి. 3) యజమాన్యం బాధ్యతగా పీఎఫ్ సమస్యలు పరిష్కారించాలి. పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చిన్నచింతకుంట మండల కేంద్రంలో ఉన్నట్టి బీడీ ఫ్యాక్టరీ యజమానులకు డిమాండ్ నోటీసు రూపం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించ పి.యాదగిరి తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎం. ఖలీల్ తెలంగాణ బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నాయకులు టిఎఫ్టియు నాయకులు ఎండి జలాల్ పాషా, పి రాజేశ్వర్, శంకర్, నేతల రాములు, రవి,శ్రీను, లింగన్న, కుమ్మరి వెంకటన్న, నరసింహ, కృష్ణ, ఎస్తేరమ్మ, రాణమ్మ ల తో పాటు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబం పరామర్శించిన ఎమ్మెల్యే.

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 1 (వార్త నిర్భయం)

వనపర్తి పట్టణంలోని పలు బాధిత కుటుంబాలను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు 25వ వార్డుకు చెందిన రిపోర్టర్ సిరాజుద్దీన్ ఇద్దరు కుమారులు ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు తీవ్ర షోకంలో ఉన్న సిరాజుద్దీన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే గారు పరామర్శించి చిన్నారుల మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారులిబినాలుగు సంవత్సరాల లోపు వయసు గల ఇద్దరు చిన్నారులు మృతి చెందడం దురదృష్టకరమును ఆయన ప్రగడ సానుభూతిని తెలియజేశారు కొన్ని సంఘటనలు జీవితంలో తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయని ఇలాంటి కష్ట సమయంలో నిలదొక్కుకొని ముందడుగు వేయాలని వారికి ధైర్యాన్ని చెప్పారు 3వ వార్డుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యూసఫ్ అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి యూసఫ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం చేయించుకోవాలని వైద్యపరమైన సహాయ సహకారాలు అందజేస్తామని ఎమ్మెల్యే కుటుంబానికి భరోసా కల్పించారులిబి మూడవ వార్డుకు చెందిన ప్రజా వైద్యశాల అంబులెన్స్ డ్రైవర్ గారి మాతృమూర్తి ఫజీలత్ బేగం ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారులిబివారి తల్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారులిబిఅనంతరం మూడవ వార్డుకు చెందిన జమీల్ సాహెబ్ 14 సంవత్సరాల వయసుగల కుమారుడు వలిద్ హుస్సేన్ మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గారు పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు అల్లారు ముద్దుగా పెంచుకున్న పిల్లలు మృతి చెందుతే ఆ బాధ మర్చిపోలేము అని ఇలాంటి దురదృష్టకర పరిస్థితి ఎవరికి రాకూడదని ఎమ్మెల్యే వాపోయారు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి పరమశించిన ఎమ్మెల్యే నాగవరం తాండకు చెందిన మన్యం నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు బుధవారం ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రిలోనే మార్చురీలో గల మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు సైకిల్ పై



వెళ్తున్న సమయంలో అటుగా వెళుతున్న మరో వాహనం టైరు పగిలి సైకిల్ పై వెళ్తున్న మన్యం నాయక్ బలంగా తగలడంతో కూరగాయల పాలైన ఆయన మృత్యువాత పడ్డట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబానికి ప్రభుత్వ పరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందించేలా చూస్తామని కుటుంబం మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన సూచించారులిబికార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ రవియాదవ్, మైనార్టీ నాయకుడు రహీం, లక్కాకుల సతీష్, జంపన్న యాదవ్, రఫీక్, ఇర్ఫాన్, వసీం, బషీర్ జహంగీర్, పాషా, అస్లాం, జమీల్, తిరుపతి యాదవ్, యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.